A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)


సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 105 శనివారం అక్టోబర్ 28 - 2023 పేజీలు 4. వేల :4 /

# జైల్లో నన్ను అంతమొందించేందుకు కుట్ర..

## - జడ్జికి లేఖ రాసిన చంద్రబాబు.



ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 27: ఏసీబీ కోర్టు జడ్జికి తెదేపా అధినేత చంద్రబాబు లేఖ పంపారు. తన భద్రత, ఆరోగ్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆయన 3 పేజీల లేఖ రాశారు. ఈ నెల 25న రాసిన లేఖను జైలు అధికారుల ద్వారా జడ్జికి పంపారు.తనను అంతమొందించేందుకు వామపక్ష తీవ్రవాదులు కుట్ర పన్నుతున్నారని అందులో చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కుట్రపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీకి లేఖ కూడా వచ్చిందని.. దానిపై ఇప్పటి వరకు పోలీసు అధికారులు ఎలాంటి విచారణ చేపట్టలేదన్నారు. దీంతో పాటు మరికొన్ని అంశాలను జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. "నేను జైలుకు వచ్చినప్పుడు అనధికారికంగా వీడియోలు, ఫొటోలు తీశారు. ఆ ఫుటేజీని పోలీసులే లీక్ చేశారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఈ తరహా వీడియో ఫుటేజీని రిలీజ్ చేశారు. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమయ్యాయి. భద్రతపై నా భయాలను గాలికొదిలేశారు. నా ప్రాణాలకు హాని ఉందని ఎస్పీకి అజ్ఞాత లేఖ వచ్చింది. వామపక్ష తీవ్రవాదులు నా హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు లేఖలో ఉంది. నన్ను చంపేందుకు రూ.కోట్లు చేతులు మారినట్లు తెలిసింది. అజ్ఞాత లేఖపై పోలీసులు ఎలాంటి విచారణ చేయలేదు. అనుకోని ఘటన నివారణకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.జైల్లో డ్రగ్స్ కేసు నిందితుడు పెన్ కెమెరాతో తిరుగుతున్నాడు. ఆ ఖైదీ జైలు లోపల ఫొటోలు తీస్తున్నాడు. ఈనెల 6న జైలు ప్రధాన ద్వారం మీదుగా డ్రోన్ ఎగురవేశారు. నా కదలికలు తెలుసుకునేందుకు డ్రోన్ వాడారు. ములాఖత్‌లో నన్ను కలిశాక వారి చిత్రాల కోసం డ్రోన్ ఎగురవేశారు. నాతోపాటు నా కుటుంబసభ్యులకు కూడా ప్రమాదం పొంచి ఉంది. జైలుపై డ్రోన్ ఎగురవేసింది వైకాపా వారేనని అనుమానం. ఈ విషయంపై పోలీసులు చర్యలు తీసుకోలేదు. డ్రోన్ ఘటన ప్రధాన సూత్రధారి ఎవరో గుర్తించలేదు. ఇది జైలు అధికారుల నిస్సహాయతకు నిదర్శనం. కొందరు గంజాయి ప్యాకెట్లు జైల్లోకి విసిరారు. గార్డెనింగ్ విధుల్లోని ఖైదీలు వాటిని పట్టుకున్నారు. రాజమహేంద్రవరం జైల్లో మొత్తం 2,200 మంది ఖైదీలు ఉన్నారు. వారిలో 750 మంది డ్రగ్స్ కేసు నిందితులు. కొంతమంది ఖైదీల వల్ల నా భద్రతకు తీవ్ర ముప్పు పొంచి ఉంది. జడ్ ప్లస్ కేటగిరీ రక్షణలో ఉన్న నా భద్రతకు ఇది తీవ్రమైన ముప్పు." అని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు



## చంద్రబాబుపై గోరంట్ల మాధవ్ సంచలన వ్యాఖ్యలు.

ఆంధ్ర ప్రగతి హిందూపురం అక్టోబర్ 27:
టిడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 2024లో చంద్రబాబు చస్తాడని...జగన్ మోహన్ రెడ్డి సీఎం అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.వైసీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రలో పాల్గొన్న గోరంట్ల మాధవ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారం రేపుతున్నాయి. చంద్రబాబు బస్సు యాత్ర చేసి, ఆ తర్వాత జైలు యాత్ర చేస్తున్నాడని గోరంట్ల మాధవ్ అవమానకర రీతిలో వ్యాఖ్యానించారు.లోకేష్ పాదయాత్ర మొదలుబెట్టి పిల్లి యాత్ర చేస్తున్నాడంటూ వివాదాస్పద రీతిలో వ్యాఖ్యానించారు. ఇక పవన్ వారాహి యాత్ర ఆపేసి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని వెటకారంగా వ్యాఖ్యానించారు. లోకేష్ తన పాదయాత్ర చుట్టిపెట్టి పారిపోయాడంటూ గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జైల్లోనే చంద్రబాబును చంపేందుకు వైసీపీ నేతలు కుట్ర చేస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సహా పలువురు టీడీపీ నేతలు ఇప్పటికే ఆరోపించిన నేపథ్యంలో తాజాగా గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలు ఆరోపణలకు ఊతమిచ్చేలా ఉన్నాయని టిడిపి నేతలు మండిపడుతున్నారు.గతంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం కూడా ఇదే తరహాలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. గన్మెన్లను, జెట్ క్యాటగిరి సెక్యూరిటీని తీసేస్తే చంద్రబాబు ఫినిష్ అంటూ సీతారాం చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఇప్పుడు అదే తరహాలో గోరంట్ల మాధవ్ కూడా వ్యాఖ్యానించడంతో చంద్రబాబుకు ప్రాణహాని తలపెట్టేలా వైసీపీ నేతల మాటలు, చేతలు ఉన్నాయని సోషల్ మీడియాలో సైతం విమర్శలు వస్తున్నాయి. ఇక తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ విధంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ సీఎం జగన్ వాటిని ఖండించకపోవడం మరిన్ని విమర్శలకు తావిస్తోంది.

# ఏపీలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 27:
ఏపీ ముసాయిదా ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా విడుదల చేశారు. ఈ మేరకు ఓటర్ల జాబితాను ఆన్ లైన్ లో ఉంచారు. ఈ జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం 4,02,21,450 మంది ఓటర్లుండగా, మహిళా ఓటర్లు 2,03,85,851 మంది, పురుష ఓటర్లు 1,98,31,791 మంది ఉన్నారు.సర్వీసు ఓటర్లు 68,158 మంది, థర్డ్ జెండర్ 3,808 మంది ఉన్నారు. అత్యధికంగా అనంతపురం జిల్లాలో 19,79,775 మంది ఓటర్లుండగా, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 7,40,857 మంది ఓటర్లున్నట్లు జాబితాలో వెల్లడైంది. ఈ జాబితాను అన్ని జిల్లాల్లోనూ రాజకీయ పార్టీలకు ఇవ్వాల్సిందిగా అధికారులకు ఈసీ సూచించింది. దీనిపై అభ్యంతరాలను డిసెంబర్ 9 వరకూ స్వీకరిస్తామని ఈసీ తెలిపింది. ఇంటింటి సర్వే పూర్తయ్యాక 2024, జనవరి 5న తుది ఓటర్ల జాబితా వెల్లడిస్తామని పేర్కొంది. 2022 జనవరి 6 నుంచి 2023 ఆగస్ట్ 30 వరకూ అన్ని స్థాయిల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ వెల్లడించింది. 21,18,940 ఓట్ల తొలగింపు ప్రక్రియను పునఃపరిశీలన చేసినట్లు తెలిపింది. ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సర్వేలో జీరో డోర్ నెంబర్లతో 2,51,767 ఓట్లు ఉన్నట్లు ఈసీ గుర్తించింది. అలాగే, 1,57,939 ఇళ్లల్లో 10 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు నమోదైనట్లు గుర్తించామని ఎన్నికల అధికారులు తెలిపారు. అయితే, ప్రత్యేక డ్రైవ్ ద్వారా జీరో డోర్ నెంబర్లలో నమోదైన ఓటర్లను 66,740కు కుదించామని, 10 మంది ఓటర్ల కంటే ఎక్కువ ఉన్న ఇళ్లను కూడా తనిఖీ చేసి 71,581కి తగ్గించినట్లు చెప్పారు.





## గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలను తప్పు పట్టిన శైలజనాథ్.

ఆంధ్ర ప్రగతి అనంతపురం అక్టోబర్ 27: రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు ఉండకూడదని ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ అన్నారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..." టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై హిందూపూర్ ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు.చంద్రబాబుని ఇప్పటికే ఆధారాలు లేకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం అరెస్ట్ చేసింది. హిందూపురం వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం. గోరంట్ల మాధవ్ గురించి మాట్లాడి వేస్ట్ అని. వైసీపీ ప్రభుత్వానికి సాగు, తాగునీరు విషయంలో సరైన ప్లానింగ్ లేదన్నారు.

## 2024లోజరిగే కురుక్షేత్ర సంగ్రామంలో

# విజయం మాదే.



ఆంధ్ర ప్రగతి శ్రీకాళహస్తి అక్టోబర్ 27: వైసీపీ ప్రభుత్వానిది ధనబలం ..తమది ప్రజాబలం అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. 2024లో జరిగే కురుక్షేత్ర సంగ్రామంలో టీడీపీ-జనసేన విజయం తథ్యమన్నారు.వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును జైల్లో పెట్టారని, 49 రోజులుగా ఒక్క రుజువు కూడా చూపించలేదని మండిపడ్డారు. పేదలకు పండుగ కానుకలు ఇవ్వడం, అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపడం చంద్రబాబు చేసిన తప్పా అని ప్రశ్నించారు. నాడు మనరాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్ అయితే..నేడు అవినీతి, దోపిడీలో నంబర్ వన్ అని విమర్శించారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు శ్రీకాళహస్తిలో శుక్రవారం నిర్వహించిన బహిరంగలో భువనేశ్వరి మాట్లాడారు. అంతకముందు వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ...'నేను ఇక్కడకు చంద్రబాబు భార్యగానే కాదు..ఒక భారత నారీగా నిజం గెలవాలని ఈ పోరాటం మీ ముందుకు తీసుకొస్తున్నాను. ఈ పోరాటం నాదొక్కదానిదే కాదు..ఈ పోరాటం ప్రజలదని గుర్తుచేస్తున్నా. కొంతమంది నా స్నేహితులు అడిగారు..నిజం గెలవాలి పోరాటానికి ఎందుకు వెళ్తున్నావు...రాష్ట్రంలో అరాచకం, హింస, వింటున్నామని చెప్పారు. కానీ ఈ మూడు రోజులు ప్రజలోకి వచ్చాక వచ్చాక నాపై టీడీపీ బిడ్డలు, ప్రజలు చూపించిన ఆదరణ, అభిమానం, ప్రేమ నాకు శ్రీరామ రక్ష. అవే నాకు రక్షణ కవచం' అని నారా భువనేశ్వరి అన్నారు. మిగతాది 4లో...

## టిడిపి జనసేన కలయిక రాజకీయ సునామి సృష్టించడం ఖాయం.

ఆంధ్ర ప్రగతి పాలకొల్లు అక్టోబర్ 27: జనసేన, తెదేపా కలయిక రాజకీయ సునామి సృష్టిస్తుందని కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ మంత్రి చేగొండి హరిరామజోగయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.పాలకొల్లులోని ఆయన నివాసంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. రాబోయే పదేళ్ల కాలంలో ఏ రంగాల్లో ప్రణాళికతో లక్ష్యాన్ని నిర్ధారించుకోవాలో తెలియజేస్తూ పవన్‌కల్యాణ్‌కు లేఖ రాశానన్నారు. 1 నుంచి 10వ తరగతి వరకు ఉచిత విద్యతోపాటు రవాణా సౌకర్యం ఉచితంగా అందించాలని కళాశాల విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలన్నారు. యువతను ఉపాధి వైపు నడిపించే సంక్షేమ పథకాలు అందించడం, రైతుల సంక్షేమం కోరుతూ ఉచిత పంటల బీమా సౌకర్యం, పంట ఉత్పత్తులకు ముందే మద్దతు ధర ప్రకటించి అమలు చేయాలన్నారు. రైతుబంధు పథకం ద్వారా వ్యవసాయ పెట్టుబడులకు ఏడాదికి రూ.20 వేలు అందించాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, సబ్‌ప్లాన్ నిధులు సక్రమ అమలు, సామాజిక న్యాయం, మత ప్రస్తావన లేని రాజకీయం, అవినీతిపై రాజీ లేని పోరాటం, సుస్థిరమైన ప్రభుత్వ ఏర్పాటు, పాలన అందించే దిశగా ప్రణాళిక రచించాలని ఆ లేఖలో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త చేగొండి సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.



# నవంబర్ 1 నుండి బాబు షూరిటీ భవిష్యత్తుకు గారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 27:
నవంబర్ 1 తేదీ నుండి బాబు షిరిడి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు నంద్యాల పట్టణంలోని హృదయ ఇన్ ఫంక్షన్ హాల్ నందు నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డిఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అంశాలపై పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు,యూనిట్ ఇంఛార్జి లు,బూత్ ఇంఛార్జి లతో సమావేశం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ తరువాత మన మీద మరింత బాధ్యత పెరిగిందని.. ఆయన అక్రమ అరెస్ట్ గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించాలని భూమా



సూచించారు. మరోవైపు నవంబర్ '1'వ తేది నుండి బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని కూడా విస్తృతంగా చేపట్టాలన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలతో మరియు పట్టణ, గ్రామాల నాయకులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అబ్జర్వర్, రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ సీనియర్ న్యాయవాది వెదుర్ల



రామచంద్రరావు గారు,పోతురాజు రవికుమార్ గారు, పట్టణ అధ్యక్షుడు మునియర్ మహమ్మద్ ఖలీల్, నంద్యాల మండల అధ్యక్షుడు గోపవరం గురునాథ్ రెడ్డి గారు, గోస్పాడు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి గారు వారితో పాటు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు మరియు గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# క్రీడల్లో రాణిస్తున్న నంద్యాల గుడ్ డే పబ్లిక్ స్కూల్ విద్యార్థులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 27:
షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో డిస్టిక్ లెవెల్ నుంచి స్టేట్ లెవెల్ లో ఆడనున్న నంద్యాల గుడ్ డే పబ్లిక్ స్కూల్ విద్యార్థులు. సంతోషం వ్యక్తం చేసిన స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు.నంద్యాల పట్టణంలో ఉన్న ది గుడ్ డే పబ్లిక్ స్కూల్ నందు చదువుతున్న నలుగురు విద్యార్థులు తరుణ్,జయ కార్తిక్,చైత్రిక రావ్ మరియు అక్షయ్ అండర్ -17,మరియు అండర్ -14 షటిల్ బాట్మింటన్ లో డిస్ట్రిక్ట్ లెవెల్లో ప్రతిభ కనబరిచి స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో వచ్చే నెల 9 నుంచి 14 వ తారీఖు వరకు వైజాగ్ లో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం పొందిన విద్యార్థులను గుడ్ డే స్కూల్ కరస్పాండెంట్ రసూల్ ఆజాద్,వైసిపి నాయకులు దేవ నగర్ భాష,కోచ్ నాగార్జున రెడ్డి,విద్యార్థుల తల్లదండ్రులు అభినందించారు.

# ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించండి.

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు, అక్టోబర్ 27:
జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం దొర్నిపాడు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు దరఖాస్తుదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ శాసనసభ్యులు బ్రిజేంద్రనాధ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష



కార్యక్రమంలో వచ్చిన 33 పేషంట్లను రిఫెరల్ హాస్పటల్లోకి తరలించి ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు పెండింగ్లో ఉన్న గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని డిఈఓను ఆదేశించారు. రీఓపెన్ అయిన కేసులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రతిరోజు సచివాలయాల్లో 3 నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలు సూచించిన మూడు రిజిస్టర్లను తప్పక నిర్వహించాలని కలెక్టర్ సచివాల సిబ్బందిని ఆదేశించారు. మండల స్థాయిలో వచ్చిన ప్రజా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలో గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



మండల స్థాయి స్పందనలో వచ్చిన కొన్ని వినతులు
1) దోర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామ నివాసితురాలు లక్ష్మీదేవి తాను నిర్మించుకున్న ఇంటికి హౌసింగ్ బిల్లు పడడం లేదని నంద్యాల హౌసింగ్ అధికారిని కలిస్తే సంబంధిత బిల్లుల మంజూరుకు సిఫార్సు చేశారు కాని ఇంతవరకు బిల్డింగ్ డబ్బులు అకౌంట్ లో జమ కాలేదని నాపై దయవుంచి నాకు బిల్డింగ్ డబ్బులు వచ్చేలా చేయుదురని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.
2) దోర్నిపాడు మండల కేంద్రానికి చెందిన పారిశుధ్య కార్మికులకు ఎనిమిది నెలల నుండి జీతాలు రావటం లేదని కుటుంబ పోషణ చాలా భారంగా ఉంది కావున మాపై దయవుంచి మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ పారిశుధ్య సిబ్బంది జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు

# డ్రాఫ్ట్ పబ్లికేషన్ క్లెయిమ్స్, అభ్యంతరాలను డిసెంబర్ 9వ తేదీలోపు తెలపండి.

**- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 27:
ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లెయిమ్స్, అభ్యంతరాలను డిసెంబర్ 9వ తేదీలోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఛాంబర్ లో ప్రత్యేక ఓటర్ల సవరణ -2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్, పోలింగ్ స్టేషన్ల పెంపు, తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల సవరణ -2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్ కు సంబంధించిన వివరాలు తెలియజేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించామన్నారు. అక్టోబర్ 27వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితా కు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు, క్లెయిమ్స్ ఉంటే తెలియజేయాలన్నారు. వాటిని డిసెంబర్ 26వ తేదీ నాటికి మొత్తం పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. జనవరి 5వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, బిజెపి తరఫున బ్రహ్మయ్య, వైయస్సార్సీపి తరఫున అమృత రాజ్, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరఫున శివరామిరెడ్డి, సిపిఐఎం ప్రతినిధి పూల నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే స్పందన కార్యక్రమంలో ఎలా కూర్చుంటారు..

## ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడానికా?

-మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.

ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు అక్టోబర్ 27:
రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, అదేవిధంగా దొర్నిపాడు లో జరిగే స్పందన కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుపుకునేందుకు ఏర్పాటు చేస్తేస్పందనలో ఎమ్మెల్యే ఎలా కూర్చుంటాడు అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యేను ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ. అదేవిధంగా ఎమ్మెల్యే పైన వారి అనుచరుల పైన కలెక్టర్ కు ఏదైనా ఫిర్యాదు చేయాలంటే ఎలా చేస్తారు, అంటే ఇన్ డైరెక్ట్ గా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం కోసమే స్పందనలో కూర్చుంటాడా? అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే ను ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ,
కలెక్టరు మరియు సంబంధిత అధికారులు మాత్రమే కూర్చవలసిన స్పందన కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే ఎలా కూర్చుంటాడు అని ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ. ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా పెద్ద ఎత్తున ధర్నాలు దీక్షలు చేస్తాం రైతుకు అన్యాయం జరుగుతే చూస్తూ ఊరుకునేది లేదు అని హెచ్చరించిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ. మీరు కూర్చోవాల్సింది స్పందనలో కాదు విజయవాడకి వెళ్లి సీఎం ఆఫీస్ లో కూర్చుని రైతులకు సాగునీరు అందించడానికి ప్రయత్నించండి అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యేను ప్రశ్నించిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ. 2003 సంవత్సరంలో రైతులకు ఇలానే కష్టం వస్తే భూమా నాగిరెడ్డి, శోభ నాగిరెడ్డి చంద్రబాబు నాయుడు తో కొట్లాడి రైతులకు న్యాయం చేశారు. ప్రజల కోసం కాదు మీరు పనిచేస్తున్నది కమిషన్ల కోసం పనిచేస్తున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యేని ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, జగన్ మోహన్ రెడ్డి సంవత్సరం క్రితం ఆళ్లగడ్డకు వచ్చి ఆళ్లగడ్డకు 100 కోట్లు ఇస్తామని చెప్పారు మరి ఇంతవరకు ఒక్క కోటి రూపాయలు కూడా తీసుకురావడానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేకు చేతకాలేదని అన్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ. జగన్మోహన్ రెడ్డి వస్తే వర్షాలు వస్తాయి, రైతు రాజు అవుతారని అన్నారు మరి రైతులకు




సాగునీటి కష్టం వస్తే ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ. రైతులు కూడా ఏమన్నా కమిషన్ ఇవ్వాలో చెప్పండి చందాలు వేసి ఇస్తాం అప్పుడేనా రైతు సమస్యలు మీకు కనబడతాయేమో అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యేను ప్రశ్నించిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ. రైతులకు సాగునీరు తెప్పించడానికి మీకు చేతకాకపోతే పక్కన కూర్చుండి మేము ఎలా తేప్పించుకోవాలో చూపిస్తాం అని ఆళ్లగడ్డ ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ



# డిప్యూటీ తాసిల్దార్, విఆర్ఓను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 27:
రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా భూములను నమోదు చేసిన డిప్యూటీ తాసిల్దార్ వై. శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెం.929లో 10.04 ఎకరాల విస్తీర్ణ దేవాదాయ భూములను రెవెన్యూ రికార్డులో తారుమారు చేసిన డిప్యూటీ తాసిల్దార్ వై శ్రీనివాసులు సస్పెండ్ చేసామన్నారు. అలాగే ఇందుకు పాల్పడిన 80 బన్నూర్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ వెంకటరమణను కూడా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు వీరిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మహానందిలో కాంట్రాక్టర్‌కు

# కంటితుడుపుగా జరిమానా విధింపు.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 27:
మహానంది దేవస్థానంలో ఊదబత్తిల వ్యాపారి/ కాంట్రాక్టర్ కొల్లి రమేష్ రెడ్డికి 5వేల రూపాయలు జరిమానా విధించినట్లు మహానంది దేవస్థానం ఈవో ఆచార్య కాపు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం మహానంది దేవస్థానంలోని ఆలయ ప్రధాన గోపురం మరియు అత్యంత పవిత్రమైన జ్వాలా తోరణం నిర్వహించే ప్రాంతం పక్కనే ఎలాంటి అనుమతి లేకుండా ఆలయ నిషేధిత ప్రాంతంలో తమ యొక్క సొంత వాహనాలకు వాహన పూజ నిర్వహించడంతో 5వేల రూపాయలు జరిమానా విధించామన్నారు. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో ఈ చర్య తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిఐపీలు, వీఐపీలు, మానసికంగా వికలాంగులు మాత్రమే అక్కడికి వాహనాల్లో వచ్చి దిగి స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకునేందుకు మాత్రమే అనుమతి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా నిషేధిత ప్రాంతంలో ఆ కాంట్రాక్టర్ తమ మూడు వాహనాలకు వాహన పూజ నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఆ కాంట్రాక్టర్ ఆలయంలోనికి వస్తున్నాడు అంటే అందరూ సెల్యూట్ చేయాల్సిందేనని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ అనుచరులతో ఇలాగే ప్రవర్తించి గర్భాలయంలోనికి ప్రవేశించడానికి ప్రయత్నించగా స్థానికంగా ఉన్న సిబ్బంది అడ్డుకున్నట్లు తెలుస్తుంది. దీంతో చీరెత్తిపోయిన ఆ కాంట్రాక్టర్ అధికారులకు మరియు పాలకమండలి లోని ఒకరికి ఫోన్ చేయడానికి ప్రయత్నించగా ఫోన్ హుండీలో వేస్తామని అక్కడ సిబ్బంది అడ్డుకొని హెచ్చరించినట్లు సమాచారం. ఆయన ఆగడాలు భరించలేక ఈ పనికి ఉపక్రమించినట్లు విశ్వాసనీయ సమాచారం. సాధారణంగా ఫిర్యాదు ఉన్నా లేకున్నా సీసీ కెమెరాల రికార్డులు ఆధారంగా కూడా నిబంధనలు అతిక్రమించిన వారికి భారీ మొత్తంలో మహానంది దేవస్థానం అధికారులు జరిమానా మరియు ఇతర చర్యలు తీసుకుంటున్నారు. కానీ దేవస్థానం నిషేధిత ప్రాంతంలో వాహనాల పూజ ప్రత్యేకంగా స్వతంత్రంగా ఆలయ పురోహితులతో నిర్వహించడం దీనికి కేవలం 5వేల రూపాయలు మాత్రమే జరిమాన విధించడం చర్చనీయాంశంగా మారింది. పాలకమండలిలోని ఒక వ్యక్తికి ఊదబత్తిల వ్యాపారి/ కాంట్రాక్టర్కు సన్నిత సంబంధాలు ఉండాయన్న ఆరోపణలతో కేవలం నామమాత్రపు జరిమానా విధించి చేతులు దులుపుకున్నట్టు తెలుస్తుంది. సాధారణంగా అయితే ఊదబత్తీలు అమ్మే షాపు ముందరనే వాహన పూజ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడంతో వారి యొక్క కాంట్రాక్టర్ రద్దు చేయాల్సి ఉంటుందేనే ప్రచారం జరిగింది కానీ కేవలం జరిమానాతో సరిపెట్టారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# సకల జనుల సంక్షేమమే సీఎం జగన్ అజెండా.

### -తిరుపతి సామాజిక సాధికార యాత్రలో వైఎస్సార్ సీపీ నేతలు.

ఆంధ్ర ప్రగతి తిరుపతి అక్టోబర్ 27:
సకల జనుల సంక్షేమమే అజెండాగా.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలుస్తూ బలహీన వర్గాలకు సామాజిక, సంక్షేమ, రాజ్యాధికారాన్ని ఇచ్చిన నేతగా సీఎం జగన్ చరిత్రలో నిలుస్తారని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ అని అక్కున చేర్చుకుని పాలనలో నిజమైన న్యాయాన్ని చేశారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్రంలో సామాజిక విప్లవం వచ్చిందని, బలహీన వర్గాలకు అధికారం ఇచ్చిన పార్టీగా వైఎస్సార్ సీపీ చరిత్ర తిరగరాసిందన్నారు. తిరుపతిలో శుక్రవారం నాడు నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర గ్రాండ్ సక్సెస్ అయినట్లు ప్రకటించారు. ప్రజలు, పార్టీ శ్రేణులు, పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలతో కలిసి నిర్వహించిన సామాజిక యాత్రలో నాలుగున్నరేళ్లలో మన పేదల ప్రభుత్వంలో పేద వర్గాలకు జరిగిన మంచిని చాటిచెప్పినట్లైందని ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని బాపూజీ కాలనీలో మహాత్మా జ్యోతి పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన తర్వాత ప్రారంభమైన సాధికార యాత్ర టౌన్ క్లబ్ కూడలి, జ్యోతి థియేటర్ మీదుగా తిరుపతి గ్రూప్ థియేటర్స్ వరకు జరిగింది. సభలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మాట్లాడారు. సభలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చి పదేళ్లలో అంచెలంచెలుగా ఎదిగి, తండ్రి రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేసి వ్యక్తి సీఎం జగన్ అన్నారు. పైరవీలతో కాకుండా సీఎం జగన్ ఫైటర్ గా రాజకీయాల్లోకి వచ్చి గెలిచారని పేర్కొన్నారు. తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధితో 38 వేల ఎకరాలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్ అన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత 40 ఏళ్లలో ఎక్కడ లేని అభివృద్ధి తిరుపతి లో చేసి చూపించామని వివరించారు. తిరుపతి అభివృద్ధి కోసం మా పోరాటం, ప్రజలకు మేలు చేయడం ఎక్కడ రాజీ పడేది లేదని పేర్కొన్నారు. బహిరంగసభలో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకునేలా ఓ పార్టీ పాలన చేస్తే అన్ని వర్గాలను సొంత వారిలా భావించి సీఎం జగన్ పాలన చేశారని పేర్కొన్నారు. కుల వ్యవస్థ నిచ్చెన మెట్లలో అట్టడుగున ఉన్న వారిని క్రియాశీలక రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి సీఎం జగన్ మోహన్ రెడ్డి అని వివరించారు. తిరుపతి కార్పొరేషన్ లో 23 సీట్లు అంటే 46శాతం బిసిలకు ఇచ్చిన పార్టీ వైఎస్సార్ సీపీయే అని వివరించారు. 140 ఏళ్లలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఏర్పడినప్పటికీ బిసిలకు ఎక్కువగా అవకాశం ఇచ్చింది లేదని, సీఎం జగన్ పాలనలో యాదవ సామాజిక వర్గం కు చెందిన బిసి మహిళలకు మేయర్ అవకాశం వచ్చిందన్నారు. రాష్ట్రం లో పెత్తందార్లు చంద్రబాబుకు అండగా నిలుస్తుంటే సామాన్య పేద వర్గాలు, ప్రజల పక్షాన



సీఎం జగన్ నిలుస్తున్నారని వివరించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే బీసలకు పెద్ద పీట వేసిందని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనీల్ కుమార్ అన్నారు. బీసీలకు తగిన రాజకీయ ప్రాధాన్యత ఇస్తామని పాయాత్రలో చెప్పిన జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో నేరవేర్చి చూపారన్నారు. ఐదుమంది డిప్యూటీ సీఎంను చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ దే అన్నారు. కార్పోరేషన్, మార్కెట్ కమీటీ లలో 60 శాతం పైగా బిసీ, ఎస్టీ, మైనారిటీ లే పదవుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఏ ముఖ్యమంత్రి అయినా స్టేజ్ ఎక్కి నా బిసీ నా ఎస్టీ, నా మైనారిటీ అని చెప్పే దమ్ముదైర్యం ఉందా.. అది కేవలం సీఎం జగన్ కే ఉందన్నారు. బిసీ, యాదవులకు కూడా మంత్రి పదవి ఇచ్చి గౌరవించాని కొనయాడారు. ఏదేమైనా మాకు దైర్యం వైఎస్ జగన్ నే అని నేడు బిసీ, ఎస్టీ, ఎస్సీ పెటెంట్ రూట్స్ ఎవరికైనా ఉన్నాయంటే అది వైఎస్ జగన్ అని అన్నారు. మరోసారి 2024లో సింహంలాగా సింగల్ వచ్చి 175/175 సీట్లలో గెలుస్తామన్నారు.

# ద్విచక్ర వాహనాలు డి ఇద్దరు మృతి.

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు అక్టోబర్ 27:
బండి ఆత్మకూరు మండల పరిధిలోని ప్రభాత్ కాలేజీ పరిసరాల్లో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలింపు. వివరాల్లోకి వెళితే గుంటూరు జిల్లా మార్టూరు గ్రామస్తులు పదిమంది యువకులు ఐదు ద్విచక్ర వాహనాలలో శ్రీశైలం దర్శనానంతరం మహానందిస్వర స్వామి దర్శనానికి వస్తుండగా మండల పరిధిలోని ప్రభాత్ కాలేజీ పరిసరాల్లో జిల్లా పరిధిలోని వెలుగోడు మండలం బోయరేవుల గ్రామస్తుడు డేవిడ్ ద్విచక్ర వాహనంను ఢీకొనడంతో స్పాట్లో ఇద్దరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలింపు. మృతులు 1. డేవిడ్ 22 సంవత్సరాలు బోయరేవుల గ్రామం, 2. కరీం బాషా 33 ఇయర్స్ మార్టూరు గ్రామం గుంటూరు జిల్లా, క్షతగాత్రుడు రఫీ.





# నవంబర్ 8న విద్యాసంస్థలు బంద్ జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూర్ అక్టోబర్ 27:
పట్టణంలోని డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్ నందు శుక్రవారం నాడు వామపక్ష విద్యార్థి సంఘాల ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు, ఏఐఎస్ఎ, ఆధ్వర్యంలో బందు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే దినేష్ కుమార్ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జునైద్ భాష ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు జితేంద్ర కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై అనేక పోరాటాల్లో 32 మంది విద్యార్థి యువజన ప్రాణ త్యాగాలతో ఏర్పాటు చేసుకున్నటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దుర్మార్గమని వారు అన్నారు. దీనికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్న కళ్ళకు కనిపించడం లేదని వారు అన్నారు. వచ్చే నవంబర్ 8 నాటికి కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షలు 1000 రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్షంగా ఆందోళనలో పాల్గొనడంతో పాటు ఆరోజు విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పార్లమెంట్ నిర్మాణానికి కూడా ఉక్కును అందించినటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఎలా ప్రైవేటీకరణ చేస్తారని ప్రశ్నించారు. విభజన హామీలు సాధించేవరకు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు అనేక పోరాటాలు నిర్వహిస్తామని ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో వారి డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో ఆత్మకూర్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఐసా మండల నాయకులు పి డి ఎస్ యు నాయకులు ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పారిశుద్ధ కార్మికులకు శ్రీశైలం ఎమ్మెల్యే వరాల జల్లు.



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం అక్టోబర్ 27:
శ్రీశైలం దేవస్థానంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, హౌస్ కీపింగ్ సిబ్బందికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వరాల జల్లు కురిపించారు.శ్రీశైలం దేవస్థానంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, హౌస్ కీపింగ్ సిబ్బందికి ప్రస్తుతం ఉన్న జీఓ ప్రకారంగా వారి జీతాలకు అదనంగా ప్రస్తుతం ఉన్న టెండర్ దారుడితో మాట్లాడి వెయ్యి రూపాయలు పెంచిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి . ఈ సందర్భంగా గంగా సదన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్మికులు హౌస్ కీపింగ్ సిబ్బంది సమావేశంలో వారి వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా కొత్తగా జీవో 7 ప్రకారం 19 వేలు వరకు పెరుగుతుందని దీనిపై దేవదాయ శాఖ అధికారులతో ఫోన్ ద్వారా ఆరా తీశారు. తక్షణమే పారిశుధ్య కార్మికుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని దేవదాయ శాఖ అధికారులను కోరిన శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గారు. అలాగే దీపావళి కానుకగా పారిశుధ్య కార్మికులకు, హౌస్ కీపింగ్ సిబ్బందికి కొత్త దుస్తులను పంపిణీ చేసిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి .

# రూ.38 లక్షల విరాళంతో ఒకరోజు అన్నప్రసాద వితరణకు అవకాశం.

### - దాతలు స్వయంగా వడ్డించవచ్చు

### - దాతల పేరు ప్రదర్శన

ఆంధ్ర ప్రగతి తిరుమల అక్టోబర్ 27:
కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవారి దర్శనార్థం దేశ విదేశాల నుంచి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు రుచిగా, శుచిగా ఒక రోజు అన్నప్రసాదాలు అందించేందుకు టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు ఒకరోజు విరాళ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ఒక రోజు పూర్తిగా అన్నప్రసాద వితరణ కోసం రూ. 38 లక్షలు విరాళం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విరాళం మొత్తం ఇప్పటివరకు రూ. 33 లక్షలు ఉండగా, పెరిగిన ధరల నేపథ్యంలో టీటీడీ రూ. 38 లక్షలకు పెంచింది.ఉదయం అల్పాహారం కోసం రూ. 8 లక్షలు, మధ్యాహ్న భోజనం కోసం రూ. 15 లక్షలు, రాత్రి భోజనం కోసం రూ. 15 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరును వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. అదేవిధంగా దాతలు తమ కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశాన్ని పొందొచ్చు.తిరుమలలోని అన్నప్రసాద భవనంలో ఉదయం 8:30 నుంచి 10.30 గంటల వరకు చట్నితో కలిపి ఉప్మా, పొంగలి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10.30 గంటల వరకు చక్కెర పొంగలి, చట్ని, అన్నం, కూర, సాంబారు, రసం, మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. తిరుమలలో అన్నప్రసాదాల తయారీకి రోజుకు 14 నుంచి 16.5 టన్నుల బియ్యం, 6.5 నుంచి 7.5 టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.



## సంపాదకీయం

# తెలుగు రాష్ట్రాల్లో రసవత్తర రాజకీయాలు !

శుక్రవారం 27-10-2023

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంటోంది. పరస్పర విమర్శలు, ప్రచారాలతో హోరెత్తుతోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధం తీవ్రరూపం దాలుస్తోంది. రైతుబంధుపై ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు..దానిపై మంత్రులు ఇతర నేతల విమర్శలతో మరింత వేడెక్కుతోంది. ఇక ఆంధ్రాలో ఎన్నికలకు ముందు వాతావరణం సాగుతోంది. పరస్పర విమర్శలు, ఆరోపణలతో ఇక్కడా రణక్షేత్రం నడుస్తోంది. అన్నింటికి మించి దివంగత ఎన్టీఆర్ తనయలు ఇద్దరూ ఎపి రాజకీయాల్లో తారాజువ్వల్లా దూసుకుని వచ్చారు. ఎపి బిజెపి అధ్యక్షురాలిగా పురంధేశ్వరి రాజకీయాలు చేస్తుంటే...నారా చంద్రబాబు నాయుడు జైలుకు పరిమితం కావడంతో ఆయన భార్య నారా భువనేశ్వరి నేరుగా రాజకీయాల్లోకి దిగారు. నిజంగా తన కూతుళ్లు ఇంతగా రాజకీయ పరిణతి చెందినవారని ఆనాడు ఎన్టీఆర్ ఊహించి ఉండరు. అలా అనుకుని ఉంటే చంద్రబాబు రాజకీయ జీవితానికి ఆనాడే తెరపడేది. తనకూతుళ్లనే ఆయన రాజకీయాల్లోకి తీసుకుని వచ్చి ఉండేవారు. కానీ అల్లుడు చంద్రబాబును నమ్మిన ఎన్టీఆర్ రాజకీయ కుట్రలకు బలయ్యారు. సొంత అల్లుడే కుట్రతో పదవీచ్యుతుడిని చేశారు. ఇప్పుడా పాపం పండిందా అన్నట్లుగా చంద్రబాబుకు కూడా జైలు జీవితం తప్పడం లేదు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. ఎందుకంటే తనకు రాజకీయభిక్ష పెట్టిన గురువు అద్వానీనే పక్కకు పెట్టిన ఘనుడు మన ప్రధాని మోడీ. రాష్ట్రపతిగా అవకాశం వచ్చినా ఇవ్వకుండా రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీకి దక్కాల్సిన గౌరవాన్ని దక్కకుండా చేశారు. దేశ రాజకీయాల్లో ఇదో చారిత్రక తప్పిదంగా, మాయని మచ్చగా నిలిచిపోనుంది. ఇకపోతే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయం రంజుగా సాగుతోంది. జగన్‌ను ఎదుర్కొనే క్రమంలో ఎన్టీఆర్ కూతుళ్లు పోటీపడి విమర్శలకు దిగుతున్నారు. ఎపిలో మద్యం దుకాణాలు, బ్రీవరీజెస్‌పైనా, ఆర్థిక సమస్యలపైనా పురంధేశ్వరి ఆరోపణలు సంధించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వమే మద్యంలో భారీ స్కామ్‌కు పాల్పడుతోందని ఆమె ఆరోపణలు సంధించారు. కేంద్రానికి ఫిర్యాదు చేశారు. నాసిరకం మద్యం తయారీ నుంచి సరఫరా వరకూ వైసీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డి కుంభకోణానికి పాల్పడు తున్నారని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని పురందేశ్వరి సంచలన ఆరోపణలు చేశారు. మద్యం తయారీ డిస్టిలరీలను బలవంతంగా లాక్కున్న వైసీపీ నాయకులు అందులో నాసిరకం మద్యాన్ని పిచ్చి బ్రాండ్లతో తయారు చేసి ప్రజల్ని దోచుకొంటున్నారని కేంద్రానికి ఫిర్యాదు చేశారు. తాము అధికారంలోకి వస్తే మద్య నిషేధం విధిస్తామని, మద్యం తయారు చేసినా, విక్రయించినా ఏడేళ్లు జైలుకు పంపుతామని మాటిచ్చిన జగన్ తన వారితోనే మద్యం తయారు చేయిస్తున్నారని ఆమె ఆరోపిస్తున్నారు. ఇక చంద్రబాబు స్కిల్ కేసులో జైలుకు వెళ్లడంతో నారా భువనేశ్వరి కూడా రాజకీయ రంగంలోకి దిగారు. నిజం గెలవాలి కార్యక్రమంతో ఆమె తిరుమల శ్రీవారిని దర్శించుకుని యాత్రలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్‌లోని పౌరుషం, చంద్రబాబులోని క్రమశిక్షణెళి మన పోరాట ఆయుధాలని, వీటి ద్వారానే వైసీపీ అరాచక ప్రభుత్వం నుంచి స్వేచ్ఛావాయువులు పీల్చుకోవాలని భువనేశ్వరి పిలుపిచ్చారు. నిజం గెలవాలి అంటూ కార్యక్రమంతో ఆమె మహాత్మాగాంధీ స్ఫూర్తితో పోరాటం చేస్తున్నామని.. ఆయన బ్రిటిషర్లపై పోరాటం చేస్తే, మనం స్వేచ్ఛ కోసం ఈ ప్రభుత్వం పై పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. అందరం కలిసికట్టుగా నందమూరి పౌరుషం, చంద్రబాబు క్రమశిక్షణ తో స్వాతంత్యం÷-ర కోసం పోరాడదాం' అని తెలిపారు. చంద్రబాబును ఎన్నిరకాలుగా ఇబ్బందిపెట్టాలని చూసినా అదరడు. బెదరడని స్పష్టం చేశారు. తమ ఇంట్లో నలుగురం నాలుగు దిక్కులైపోయామని.. ఆవేదన చెందారు. ఇక వైసిపి కూడా సామాజిక యాత్ర పేరుతో యాత్రలకు బయలుదేరింది. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సిఎం జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిఎం జగన్ కూడా ఓ వైపు తాను అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే.. మరోవైపు చంద్రబాబు అవినీతి పాలన పైనా దుమ్మెత్తి పోస్తున్నారు. అక్రమంగా పోగేసుకున్నారని వెళ్లిన ప్రతిచోటా ప్రచారం చేస్తున్నారు. పనిలో పనిగా విమర్శలు గుప్పిస్తున్నారు. సామాజికయాత్ర పేరుతో జిల్లాల్లో యాత్రలకు వైసిపి శ్రీకారం చుట్టింది. ఏపీలో పేదల బతుకులు బాగు చేసిన ఘనత సీఎం జగన్ దేనని వైసీపీ నేతలు ప్రశంసించారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా వైసీపీ 'సామాజిక సాధికార యాత్ర' పేరుతో చేపట్టిన బస్సు యాత్ర ఇచ్ఛాపురం నుంచి ప్రారంభమైంది. మొత్తం 60 రోజుల పాటు మొత్తం 175 నియోజక వర్గాల్లో ఈ యాత్ర కొనసాగనుంది. మొత్తంగా ఎపి రాజకీయాలు ఇలా సాగుతున్నాయి. ఇక ఎన్నికల వేళ తెలంగాణలో రైతుబంధుపై రచ్చ మొదలయ్యింది. ఎన్నికల సమయం లో దీనిపై నిషేధం విధించాలని కాంగ్రెస్ ఇసికి చేసిన ఫిర్యాదుతో రచ్చ మొదలయ్యింది. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలకు ఈ ఫిర్యాదు ప్రబల నిదర్శనమంటూ బిఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి దిగడంతో రాజకీయాలు వేడెక్కాయి. ఓ వైపు బిజెపి నుంచి నేతలు ఒక్కొక్కరే బయటకు జారుకుంటున్నారు. రాజగోపాల్ రెడ్డి కూడా పార్టీని వీడడంతో పార్టీ భవిష్యత్‌పై అనుమానాలు బయటుదేరాయి. మరోవైపు జనసేనతో బిజెపి కలసి పోరాడాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎపిలో టిడిపితో జనసేన పొత్తులు కుదుర్చుకున్నది. మొత్తంగా రాజకీయాల్లో పడి ప్రజల సమస్యలు వెనక్కి పోయినట్లే. అందరి లక్ష్యం ఎన్నికల్లో గెలవడం..అధికారం పొందడమే అన్నది జగమెరిగిన సత్యం. ఈ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి విజ్ఞత ప్రదర్శిస్తారన్నది చూడాలి. అవే పార్టీలు..అవే సమస్యలు..అయినా ఓటర్లు తమ విజ్ఞతతో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిందే.

# 2024లోజరిగే కురుక్షేత్ర సంగ్రామంలో విజయం మాదే.




టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు ఆత్మగౌరవం ఇచ్చారు..చంద్రబాబు ఆత్మవిశ్వాసం ఇచ్చారు అని నారా భువనేశ్వరి అన్నారు. ప్రజల కోసం పోరాడే నాయకుడు చంద్రబాబు అని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ ప్రజలు, రాష్ట్ర అభివృద్ధికి కష్టపడే వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తిని నిర్బంధించారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రజల సొమ్ముతిన్నారని ప్రజలుకానీ, కార్యకర్తలు కానీ ఎవరూ నమ్మడం లేదు. ఎందుకంటే 49 రోజులుగా ప్రభుత్వం ఒక్క రుజువు కూడా చూపించలేకపోయింది అని అన్నారు. మొదట రూ.3 వేల కోట్ల అవినీతి జరిగిందని, తర్వాత రూ.371 కోట్ల అవినీతి అని, ఇప్పుడు రూ.27 కోట్లు అవినీతి జరిగిందని చెప్తున్నారు. కేసు నమోదు చేసినా ఇప్పటి వరకు రుజువులు లేవు..దీన్ని బట్టి చూస్తే ఇదీ ఈ ప్రభుత్వం చేసే అరాచకం. చంద్రబాబు అభివృద్ధి చేయడం తప్పా. రాష్ట్రమే కుటుంబంగా కష్టబడటం తప్పా.? అని నారా భువనేశ్వరి నిలదీశారు.

ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడం తప్పా.? నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వడం తప్పా.? అమరావతి రాజధాని కట్టడం..పోలవరం నిర్మించడం తప్పా.? అని నారా భువనేశ్వరి ప్రశ్నించారు. 'రాయలసీమకు కియా కార్ల పరిశ్రమను తీసుకురావడం తప్పా.? యువతకు ఉద్యోగాల కోసం స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడం తప్పా.? మహిళలకు పసుపుకుంకుమ, తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ పథకాలు తీసుకురావడం తప్పా. అన్నా క్యాంటీన్, పేదలకు పండుగ కానుకలు ఇవ్వడం తప్పా.?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఏపీ అంటే అభివృద్ధిలో టాప్..కానీ ఇప్పుడు అరాచకం, అక్రమ కేసులు, రాజకీయ దాడుల్లో టాప్ గా ఉంది అని ధ్వజమెత్తారు.'రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు, గంజాయి, నిరుద్యోగుల ఆత్మహత్యల్లో రాష్ట్రం టాప్ లో ఉంది. ఏపీ అంటే సెటిల్ మెంట్లు, భూ దందాలు, కమీషన్ల కోసం కంపెనీలను బెదరగొట్టడం, విద్యుత్ బిల్లు అడిగితే కేసులు పెట్టడంలో రాష్ట్రం టాప్ లో ఉంది. నిత్యవసర సరుకుల ధరలు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా..రాజధాని, దిక్కూ, మొక్కూలేని రాష్ట్రం. కార్యకర్తలు ర్యాలీలు తీసినా కేసులు పెడుతున్నారు' అని మండిపడ్డారు.

శ్రీకాకుళానికి చెందిన టీడీపీ బిడ్డలు సైకిల్ ర్యాలీ చేస్తే చొక్కాలు చించి, జెండాలు పీకేశారు అని పుంగనూరు ఘటనపై నారా భువనేశ్వరి మండిపడ్డారు. ప్రజల సహకారంతో టీడీపీ బిడ్డలు ఎప్పుడూ ముందుకు సాగుతారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎంతో గొప్పది. దేశాన్ని రాజ్యాంగమే నడిపిస్తుంది. అంబేద్కర్ చెప్పిన మంచిమాట మీకు చెప్తాను...రాజ్యాంగం ఎంత గొప్పది అయినా అమలు చేసే వ్యక్తి మంచి వారు కాకపోతే రాజ్యాంగం మంచి ఫలితాలు ఇవ్వదు..రాజ్యాంగంలో లోపాలున్నా అమలు చేసేవాళ్లు మంచివాళ్లు అయితే ప్రజలకు మంచి జరుగుతుందని చెప్పారు. కానీ ఇప్పుడ రాష్ట్రంలో అదే జరగుతోంది అని ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కాక ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని వ్యాక్యానించారు. ఈ ప్రభుత్వం పని అయిపోయింది. చంద్రబాబు బయటకు వచ్చి మీకోసం మళ్లీ కష్టపడతారు అని చెప్పుకొచ్చారు. దేవుడు దయతో, ప్రజల మద్ధతులో చంద్రబాబు వస్తారు..మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీది ధనబలం అయితే మనది ప్రజాబలం అని చెప్పుకొచ్చారు. '2024లో వచ్చే కురక్షేత్ర సంగ్రామంలో టీడీపీ - జనసేన విజయం తథ్యం. వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును నిర్బంధించారు. ఆయన చాలా స్ట్రాంగ్ పర్సన్. చంద్రబాబు చాలా ధైర్యంగా ఉన్నారు. ప్రజల కోసం, టీడీపీ బిడ్డల గురించే చంద్రబాబు అడుగుతున్నారు'అని నారా భువనేశ్వరి అన్నారు.

# కుట్టు మిషన్ రూపకర్త సింగర్

### - కనిపెట్టి ప్రపంచాన్నే మార్చేశాడు



న్యూఢిల్లీ,అక్టోబర్ 27 ):

కుట్టు మిషన్ రూపకర్త ఐజాక్ మెరిట్ సింగర్ జననం ..ఇదొక సరికొత్త వస్త్ర ప్రపంచాన్ని సృష్టించింది.. వినూత్న రీతుల్లో.. విభిన్న రంగుల్లో.. వివిధ రకాల డ్రెస్సులు మనముందు ఉంటున్నాయి. కొందరు ఫేషన్ అంటారు. మరికొందరు ప్యాషన్ అంటారు. కొత్త కొత్త మోడల్స్‌తో మోడ్రన్ ట్రెండ్‌ను సెట్ చేస్తున్నది వస్త్రం. వస్త్రం పుట్టుక ఏంటి.. అది వస్త్రమెలా అయ్యింది? విభిన్న రీతుల్లో ఎలా డిజైన్ చేయగలుగుతున్నారు? బట్టల్ని కుట్టే సాధనాన్ని ఏమంటారు. దానిని ఎవరు కనిపెట్టడమే అద్భుతం. ఆధునిక యుగంలో కుట్టుమిషన్ లేని జీవితాన్ని ఊహించగలేం. మొదట్లో కుట్టుపని అంతా చేతులతోనే జరిగేది. అలా ఎంతసేపు కుడతాం ఎన్ని బట్టలని కుడతాం.. అందుకే ఐజాక్ మెరిట్ సింగర్ అనే సాదాసీదా వ్యక్తి ఇప్పుడు మనం వాడుతున్న కుట్టు మిషన్‌ను రూపొందించాడు. అయితే మెరిట్ సింగర్ కన్నా ముందు కుట్టుమిషన్‌ను ఎలియాస్ హోవే అనే అమెరికన్ కనిపెట్టాడు. కానీ ఆధునిక పద్ధతుల్లో నేటి పరిస్థితులకు అనుగుణంగా కుట్టుమిషన్‌ను చేసిపెట్టింది మాత్రం సింగరే అని చెప్పొచ్చు.సింగర్ అక్టోబర్ 27, 1811న జన్మించాడు. సాధారణ మధ్యతరగతి కుటుంబం. అమెరికాలోని న్యూయార్క్ పిట్స్‌టౌన్‌లో వాళ్ల నివాసం. జర్మనీ నుంచి వలస వచ్చిన యూదు కుటుంబం. తండ్రి ఆడమ్ సింగర్.. తల్లి రూత్ బెన్సన్. రోజూ ఏదో ఒక పనిచేస్తేనే కుటుంబం గడిచేది. వాళ్ల నాన్న ఏదో కూలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించే వాడు.సింగర్ కుట్టుమిషన్ విప్లవాత్మకమైంది. మిగతా అన్ని యంత్రాలను కాకుండా మహాత్మాగాంధీ సింగర్ కుట్టుమిషన్ గురించి చాలా సందర్భాల్లో మెచ్చుకున్నాడు. ఇప్పటివరకు కనిపెట్టిన కొన్ని ఉపయోగకరమైన ఆవిష్కరణల్లో సింగర్ కుట్టుమిషన్ ఒకటి అంటూ ప్రశంసించారు. సింగర్ ఆవిష్కరణకు మార్కెట్లో మంచి గిరాకీ ఏర్పడింది. దీంతో సింగర్ కుట్టుమిషన్‌ల తయారీ సంస్థ ఏర్పాటుచేశాడు. సింగర్ కంపెనీ అమెరికాలోని మొట్టమొదటి బహుళజాతి సంస్థల్లో ఒకటిగా నిలువడం విశేషం. అతడే మొదటిసారిగా కుట్టుమిషన్‌ను కనిపెట్టకపోయినప్పటికీ అతడు తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను పరిశీలించి పేటెంట్ కూడా సంపాదించుకున్నాడు.

# ఉమ్మడి నిజామాబాద్‌లో కారుజోరు

### - కెసిఆర్ పోటీతో ఊరూరా ప్రచారహోరు - గతంలో ఎప్పుడూ కానరాని హుషారు

### - ప్రచారంలో వెనకబడ్డ కాంగ్రెస్,బిజెపి

నిజామాబాద్,అక్టోబర్ 27

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్‌లో జోష్ నెలకొంది. కామారెడ్డి బరిలో బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ పోటీకి దగడంతో ఇప్పుడు గతంలో ఎప్పుడూ లేని ఉత్సాహం కానవస్తోంది. కామారెడ్డి పోటీ ప్రభావం కాస్తా ఉమ్మడి జిల్లా అంతటా కానవస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా గులాబీ పార్టీకి ముందునుంచీ కంచుకోటగా ఉంటూ వస్తోంది. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి బిజెపి అభ్యర్థిగా ధర్మపురి అర్వింద్ గెలిచినా... బిజెపికి పెద్దగా ఎదుగుదల కానరాలేదు. బిఆర్ఎస్ ఎక్కడా తగ్గలేదు. అందుకు స్థానిక ఎన్నికలు కూడా రుజువు చేశాయి. ఆది నుంచి నేటి వరకు అన్ని ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీకే ఇక్కడి ప్రజలంతా జై కొడుతున్నారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే జోరు కనిపిస్తున్నది. కెసిఆర్ రాకతో రెట్టించిన ఉత్సాహంతో గులాబీ జెండాకు జిల్లాలో ప్రజామద్దతు వెల్లువెత్తు తున్నది. ఊరూరా అపూర్వ స్పందన లభిస్తున్నది. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా సంఘాలకు సంఘాలే స్వచ్ఛందంగా ముందుకొస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కారుకే మా ఓటు అని బహిరంగంగానే ప్రకటిస్తు న్నాయి. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వయం గా గులాబీ దళపతి, సీఎం కేసీఆరే పోటీ చేస్తుండడంతో ఒక్కసారిగా పరిస్థితులు తారుమారు అయిపోయాయి. కామారెడ్డి మొదటి నుంచి బీఆర్ఎస్‌కు పెట్టని కోటగా నిలిచింది. అలాంటి గడ్డపై నుంచి స్వయంగా కేసీఆర్ వచ్చి పోటీ చేస్తుండడంతో ఉద్యమ కాలం నాటి సంగతులను ఇక్కడి ప్రాంత వాసులంతా గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నిలబెట్టడంలో ఉద్యమ కాలంలో కామారెడ్డి సైతం వేదికగా నిలిచింది. పెద్ద ఎత్తున ఉద్యమాలు జరగడానికి ఈ ప్రాంతం వేదికైంది. నాడు కేసీఆర్‌కు ఈ ప్రాంత ప్రజల మద్దతు పెద్ద ఎత్తున దక్కింది. ఇప్పుడు కూడా అదే స్థాయి లో ప్రజల మద్దతు ఉండబోతున్నది. ఇందులో భాగంగానే గ్రామాల్లో స్వచ్ఛం దంగా కేసీఆర్‌కు జై కొడుతూ కుల సంఘాల వారీగా తీర్మానాలు సైతం చేశారు. కేసీఆర్‌కే మూకుమ్మడిగా ఓట్లేసి గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ సైతం చేశారు. కారు జోరుకు కాంగ్రెస్, బీజేపీ ఇప్పటికే కుదేలయ్యా యని బిఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఎన్నికల షెడ్యూల్ రాకమునుపు నుంచే ఎన్నికల కదనరంగంలో బిఆర్ఎస్ దిగి ప్రజల్లోకి వెళ్తున్నది. నిత్యం ప్రజల్లోనే ఉంటూ బీఆర్ఎస్ శ్రేణులంతా కారు గుర్తుకే ఓటేసే విధంగా ప్రజలను చైతన్యం చేస్తున్నారు. స్పీకర్ పోచయారం శ్రీనివాసరెడ్డి, మంత్రి వేముల ప్రశాంతరెడ్డి లకు తోడుగా ఎమ్మెల్సీ కవిత కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంతో కాంగ్రెస్, బీజేపీలు డీలాపడి పోయాయని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు గుప్పిస్తున్నారు. అధినేత కేసీఆర్ ఆదేశాలతో ఎమ్మెల్యే అభ్యర్థు లంతా జోరుగా ప్రచార పర్వాన్ని చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికీ సగం మంది అభ్యర్థులను కూడా ప్రకటించలేదు. కెసిఆర్ మీద ఎవరు పోటీ చేస్తారో కాంగ్రెస్, బిజెపిలు తేల్చుకోలదు. అందరికన్నా ముందే అభ్యర్థులను ప్రకటించిన గులాబీ పార్టీ ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడకి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ అధినాయకత్వాల తీరుతో దిగువ శ్రేణి నాయకులు, కార్యకర్తలు గులాబీ జెండా వైపు చూస్తున్నారు. బీఆర్ఎస్ ఎన్నికల హామీలపై ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తున్నది. అక్టోబర్ 15న సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను కర పత్రాల రూపంలో ఇంటింటికీ బీఆర్ఎస్ కార్యకర్తలు చేరవేస్తున్నారు. మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ గులాబీ దళం ముందుకు సాగుతున్నది. ఆసరా పింఛన్ల మొత్తం పెంపు, రైతుబంధు పెట్టుబడి సాయం రూ.16వేలు, కేసీఆర్ బీమాప్రతి ఇంటికి ధీమా వంటి విప్లవాత్మకమైన పథకాలపై ఇప్పటికే జనాల్లో చర్చ చేస్తున్నారు. బీమా పథకంపై అందరిలోనూ ఆసక్తి పెరిగింది. మహిళా భృతి అంశంపైనా అనుకూలతలు ఏర్పడ్డాయి. మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను ఇంటింటికెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఇక కామారెడ్డి జిల్లాలో స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి విరామం లేకుండా ప్రజల మధ్యే తిరుగుతున్నారు. జుక్కల్‌లో హన్మంత్ షిండే, ఎల్లారెడ్డిలో జాజాల సురేందర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిజామాబాద్ జిల్లాలోనూ ప్రచార కార్యక్రమాలు వినూత్నంగా జోరుగా సాగుతున్నాయి. ఆర్మూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి నేతృత్వంలో వందలాది మంది కార్యకర్తలు గులాబీ పార్టీ విజయం కోసం జోరుగా ప్రచారం చేస్తున్నారు. వాహనాల ర్యాలీలతో పాటుగా సోషల్ మీడియాలోనూ జీవన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులపై పెద్ద ఎత్తున ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేస్తూ ఇంటింటికీ కేసీఆర్ పరిపాలన గొప్పతనాన్ని వివరిస్తున్నారు. బా ల్కొండ నియోజకవర్గంలో ఇప్పటికే జోరుగా ప్రచా రం చేశారు. రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మాతృవియోగం కలగడంతో కాసింత బ్రేక్ పడింది. బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్ ఆయన భార్య ఫాతిమా ప్రచారం చేస్తున్నారు. నిజామాబాద్ అర్బన్‌లో ఎమ్మెల్యే బిగాల గణెళిశ్ గుప్తా డివిజన్ల వారీగా ప్రచారం చేస్తుండడంతో పాటు కుల సంఘాలతో ప్రత్యేక భేటీలు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. నిజామాబాద్ రూరల్‌లోనూ జోరు కనిపిస్తోంది. నిజామాబాద్ అర్బన్, బోధన్ నియోజకవర్గాలకు బీఆర్ఎస్ ఇన్‌చార్జీగా నియమితులైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం ప్రజల్లోకి వెళ్తున్నారు. తనదైన శైలిలో ప్రసంగిస్తూ జాతీయ పార్టీల తీరును ఎండగడుతున్నారు.